17వ రోజూ అంగన్వాడీల సమ్మె

పోస్టు కార్డులతో వినూత్న నిరసన

చిత్తూరులో..

యాదమరిలో..

కుప్పంలో..

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: చిత్తూరు సిడిపిఓ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు. గురువారం 17వ రోజు సమ్మె సందర్భంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అవలంభిస్తున్న విధానానికి నిర్లక్ష్య వైఖరికి మొండి వైఖరికి వ్యతిరేకంగా చిత్తూరులోని అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు పోస్ట్ ఉద్యమాన్ని చేపట్టి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఏఐటియుసి, సిఐటియు, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు కే.ప్రభావతి, కే.సుజిని, బుజ్జి, అరుణ, నాయకత్వం వహించారు. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సంఘాల నాయకత్వాన్ని ప్రభుత్వం, సంబంధిత అధికారులు చర్చలకు ఆహ్వానించి చర్చించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

కుప్పం: కుప్పం ప్రాజెక్టులో 17వ రోజు అంగన్వాడీ సమ్మె సందర్భంగా గురువారం పోస్టు కార్డుల ఉద్యమాన్ని యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బాధ్యతారహితంగా వ్యవహరిస్తూ అంగన్వాడీల సమస్యలపై అపద్దాల ప్రచారం చేయడానికి తీవ్రంగా ఖండించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా తప్పుదారి పట్టించే పద్ధతుల వ్యవహరించడం దుర్మార్గమన్నారు. మంత్రుల కమిటీ అంగన్వాడీల సమస్యలను సీఎం దృష్టికి మేమంతా తీసుకెళ్లలేదని చెప్పడం దుర్మార్గమన్నారు. ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తామని తప్ప వెనక్కి తగ్గేది లేదని పిలుపునిచ్చారు. రోజురోజుకి అంగన్వాడీ ఉద్యమానికి మద్దతు పెరుగుతున్నదని దీన్ని చూసైనా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. సమస్యలు పరిష్కారం కాకుండా సమ్మె విరమించేది లేదని ఇలాంటి బెదిరింపులు అంగన్వాడీ ఉద్యమం ఎన్నో చూసిందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చేయకపోతే జనవరి 3న కలెక్టరేట్లు ముట్టడిస్తామని హెచ్చరించారు.

కార్వేటినగరం: స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని కార్వేటినగరం, వెదురుకుప్పం, శ్రీరంగారాజ పురం మండలాలకు చెందిన అంగన్వాడీలు గురువారం 17వ రోజు పోస్ట్ కార్డులతో నిరసన తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి మమతా, ఏఐటియుసి రాధమ్మలు మాట్లాడుతూ తమ సమ్మెకు మద్దతు తెలిపిన పార్టీల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. యూనియన్ నాయకులు రాణి, నాగమ్మ, వల్లెమ్మ పాల్గొన్నారు.

పలమనేరులో..

శాంతిపురం: జనవరి 3న జరిగే కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షుడు వాడ గంగరాజు పిలుపునిచ్చారు. గురువారం శాంతిపురం ప్రాజెక్టులో 17వ రోజు అంగన్వాడి సమ్మె సందర్భంగా పోస్టు కార్డుల ఉద్యమాన్ని ఆయన ప్రారంభించారు. అంగన్వాడీ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు శోభ, ఎర్రమ్మలతోపాటు అంగన్వాడీలు పాల్గొన్నారు

పలమనేరు: స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 17 రోజూ కొనసాగింది. ఈ సందర్భంగా పోస్టుకార్డుల ద్వారా ముఖ్యమంత్రికి తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ పోస్టుకార్డుల ఉద్యమం ప్రారంభించారు. కార్యక్రమంలో సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్టియు నాయకులు గిరిధర్ గుప్తా, మద్దెల సుబ్రహ్మణ్యం, అంగన్వాడీలు జ్యోతి, శాంతి, భారతి, పద్మావతి పాల్గొన్నారు.

యాదమరి: రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తోందని కనుక జనవరి 3వ తేదీ జిల్లా కలెక్టరేట్ ముట్టడిస్తామని అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు షకీలా తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని యాదమరి తహశీల్దార్ కార్యాలయం ఎదుట 17వ రోజు సమ్మె కొనసాగించారు. ఈసందర్భంగా పోస్టుకార్డుల ఉద్యమాన్ని ప్రారంభించారు.

బైరెడ్డిపల్లి: మండల సెక్టార్ పరిధిలోని అంగన్వాడీల సమ్మె గురువారం 17వ రోజూ కొనసాగింది. ఈసందర్భంగా సిఐటియు, ఏఐటియుసి, ఐఎఫ్టియు నాయకులు ఆధ్వర్యంలో అంగన్వాడీలు పోస్టు కార్డుల ద్వారా తమ డిమాండ్లను ముఖ్యమంత్రికి తెలిపే ఉద్యమం ప్రారంభించారు. సమ్మెలో అంగన్వాడీలు శంకుతల, సరోజ, బిఆర్.నిర్మల, తిప్పక్క, ముని వెంకటమ్మ, రజిని, నాగవేణి, మంగమ్మ, ఉమా పాల్గొన్నారు.

మంత్రి రోజా ఇల్లు ముట్టడి

నగరి: రాష్ట్ర మంత్రి రోజ సెల్వమని ఇంటిని అంగన్వాడీ కార్యకర్తలు, కార్మిక సంఘాల నాయకులు ముట్టడి చేశారు. అంగన్వాడీ సమస్యల పట్ల జగన్మోహన్ రెడ్డి నిర్లక్ష్య వైఖరి నశించాలని, జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలు అమలు చేయాలని నినాదాలు చేశారు. దీంతో పెద్దసంఖ్యలో పోలీసులు ఎమ్మెల్యే ఇంటికి చేరుకుని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేంద్ర, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి సురేంద్రనాథ్‌లు మాట్లాడుతూ అంగన్వాడీ సమస్యలను నిర్లక్ష్యం చేస్తే వచ్చే ఎన్నికల్లో వైయస్సార్ పార్టీకి బుద్ధి చెబుతారని హెచ్చరించారు. అనంతరం మంత్రి ఆఫీసులో వినతిపత్రం ఇచ్చారు. నాయకులు వెంకటేశు, పెరుమాళ్, వేలన్, బాష, అంగన్వాడీలు ధనకోటి, పంచవర్ను, కస్తూరి, విజయ ఉమా, కళ, మైధిలి, షీలా, షర్మిల, భవాని, చాముండేశ్వరి పాల్గొన్నారు.

కార్వేటినగరంలో..

బైరెడ్డిపల్లిలో..

నగరిలో..

రౌడీ రాజ్యం పోవాలి..

ప్రజాప్రభుత్వం రావాలి...

- అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీల సమస్య పరిష్కారం, నిరుద్యోగులకు ఉద్యోగం
- ప్రశాంతమైన కుప్పం నియోజకవర్గాన్ని రౌడీ రాజ్యంగా మార్చారు
- కుప్పం బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు

సభలో మాట్లాడుతున్న నారా చంద్రబాబు నాయుడు

ప్రజాశక్తి- గుడిపల్లి: కుప్పం నియోజకవర్గంలో ఎమ్మెల్యే, టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మూడు రోజుల పర్యటనలో భాగంగా గుడిపల్లి మండలంలో గురువారం భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీ రాజ్యం పోవాలి.. ప్రజా ప్రభుత్వం రావాలని అంటే ప్రతిఒక్కరు సైనికులు లాగా తెలుగుదేశం పార్టీకి పనిచేయాలన్నారు. సంపద సృష్టించి ప్రజలకు సంక్షేమ పథకాలు మూడింతలు అందిస్తానని ఈ సైకో ప్రభుత్వం పది రూపాయలు సంక్షేమ అందించి నూరు రూపాయలు ప్రజల వద్ద దోచుకుంటుందని.. నూరు రోజులు ఆగితే మన ప్రభుత్వం వస్తుందని అన్నారు. కుప్పం నియోజకవర్గం ప్రశాంతతకు మారుపేరు అని, అలాంటి కుప్పం నియోజకవర్గంలో వైసిపి రౌడీ మూకల వలన ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు. ప్రభుత్వ భూములను అక్రమంగా క్వారీలను దోచుకుంటున్నారని 'దోచుకో దాచుకో' అనే చందంగా ఈ ప్రభుత్వం తయారైందని అన్నారు. రాష్ట్రంలో రైతులకు ప్రభుత్వం ద్వారా ఇచ్చే డ్రిప్ ఇరిగేషన్, గ్రీన్ హౌస్‌లు గానీ సబ్సిడీ రూపంలో ఇంతవరకు అందించిందా అని ప్రశ్నించారు. రోజురోజుకు రాష్ట్రంలో నిరుద్యోగ యువత పెరిగిపోయిందని ఉద్యోగాలు లేక పొరుగు రాష్ట్రాలకు వెళ్తున్నారని మన ప్రభుత్వం వచ్చిన వెంటనే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా రాష్ట్రంలో రౌడీ రాజ్యాన్ని కూకిటేళ్లతో అణిచివేస్తానని, ప్రభుత్వ ఉద్యోగులు ఏదో ఒక రూపంలో రోడ్డుల పైకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ వారి అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారని, ఇటీవల కాలంలో అంగన్వాడీ ఉద్యోగస్తులు తమ న్యాయమైన డిమాండ్ జీతాలు పెంచాలని వేడుకుంటుంటే వారిపై కూడా దాడులు చేసి తీవ్రంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే వారికి తప్పకుండా న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం సాయంత్రం 4గంటలకు జరగవలసి ఉండగా చంద్రబాబు ఐదు గంటలకు రావడంతో టిడిపి అభిమానులు, నాయకులు, కార్యకర్తలు ప్రజలు భారీగా ఆయన కోసం వేచి ఉండి ఈసభను జయప్రదం చేశారు. దీంతో ఆయన వారందరికీ కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, చిత్తూరు జిల్లా పార్టీ అధ్యక్షులు పులివర్తి నాని, మండల పార్టీ అధ్యక్షులు టిఎం.బాబు నాయుడు, కుప్పం నియోజకవర్గం ఆర్.చంద్రశేఖర్, జనసేన పార్టీ అధ్యక్షులు అమీర్, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సుబ్రమణి, క్లస్టర్ ఇంచార్జ్ హేమంత్ గౌడ్, మాజీ జెడ్పిటిసి బెయేటప్ప నాయుడు, మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

రెండవ రోజు పర్యటన వివరాలు

29వ తేదీ శుక్రవారం ఉదయం స్థానికుల నుండి వినతిపత్రాలను అందుకోవడంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. నియోజకవర్గ పరిధిలోని శాంతిపురం మండల కేంద్రంలో బహిరంగ సభ, రామకుప్పం మండలం పోలీస్‌స్టేషన్ సర్కిల్‌కు చేరుకుని ప్రజలను ఉద్దేశించి బహిరంగ సభలో పాల్గొంటారు. అక్కడి నుంచి కుప్పం చేరుకుని స్థానిక ఎంఎం మహల్, బిసిఎన్ గ్రాండ్ ఇన్‌లలో నాలుగు మండలాలకు చెందిన టిడిపి, జనసేన నాయకులతో ముఖాముఖి సమావేశం, సమావేశాల అనంతరం తిరిగి రహదారులు, భవనాలశాఖ అతిధి గృహంలో బస చేశారు.

చంద్రబాబుకి ఘన స్వాగతం

చిత్తూరుఅర్బన్: బెంగుళూరు నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు నగరానికి విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి బెంగుళూరు ఎయిర్పోర్ట్‌లో చిత్తూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు గురజాల జగన్‌మోహన్ ఘనస్వాగతం పలికారు. తెలుగుదేశం పార్టీ బెంగుళూరు ఫోరం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమరశంఖారావంలో పాల్గొన్నారు.

కనీస వేతనాలు అమలు చేయండి

కలెక్టరేట్ ఎదుట గ్రామపంచాయతీ కార్మికుల ధర్నా

జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న పంచాయతీ, భవన నిర్మాణ కార్మికులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలి, రెగ్యులర్ చేయాలి, పెండింగ్ జీతాలు ఇవ్వాలి, గ్రీన్ అంబాడిసర్లకు రూ.10,000లు ఇవ్వాలని సిఐటియు అనుభంధ గ్రామ పంచాయతీ కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేసి డిఆర్ఓ రాజశేఖర్‌కి వినతిపత్రం అందజేశారు. అలాగే భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి, రాష్ట్ర ప్రభుత్వం మళ్లించిన సంక్షేమ నిధులను బోర్డుకు జమచేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేసి డిఆర్ఓకి వినతిపత్రం ఇచ్చారు. బిల్డింగ్ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి మిన్నల్ జ్యోతి, బంగారు మురళి, సురేష్, హేమంత్, గ్రామ పంచాయతీ కార్మికుల జిల్లా ప్రధానకార్యదర్శి గోవిందప్ప, అధ్యక్షులు మధు, కోశాధికారి రామకృష్ణల ఆధ్వర్యంలో ధర్నాలు నిర్వహించారు. ధర్నాలను ఉద్దేశించి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చైతన్య మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి కార్మికవ్యతిరేకం విధానాలు విడనాడి పంచాయతీ కార్మికులు, భవననిర్మాణ కార్మికులు కోర్కెలును అంగీకరించాలని, లేకుంటే రానున్న ఎన్నికల్లో తగిన బుధి చెపుతా హెచ్చరించారు. ధర్నాలో నాయకులు మిన్నల్ జ్యోతి, గోవిందప్ప,తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శికి సమ్మె నోటీసు

బంగారుపాళ్యం: పారిశుధ్య కార్మికుల కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి సంబంధించి మండలంలోని పారిశుధ్య కార్మికుల యూనియన్ మండల అధ్యక్షులు పొన్నమని ఆధ్వర్యంలో గురువారం పంచాయతీ కార్యదర్శి శంకర్‌కు సమ్మె నోటీసును అందజేశారు. వారు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సమస్యలపై జిల్లాలోని పారిశుధ్య కార్మికులు కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపడుతున్నామని, అందుకు అనుమతి మంజూరు చేయాలని కోరారు. కార్మికులు రవిప్రసాద్, సుబ్రమణ్యం, కన్నయ్య, పోన్‌రాజ్ పాల్గొన్నారు.

29న జిల్లా నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశం

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధన చట్టం అమలుపై, సఫాయి కర్మాచారి చట్టం అమలుపై జిల్లా నిఘా, పర్యవేక్షణ కమిటీ సమావేశంను జిల్లా కలెక్టరు, ఛైర్మన్ సగిలి షన్మోహన్ అధ్యక్షతన ఈనెల 29వ తేదీ శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు కలెక్టరేట్‌లోని సమావేశపు మందిరంలో జరుగుతుందని జిల్లా ఎస్సీ సంక్షేమ, సాధికారత అధికారి జి.రాజ్యలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంకు కమిటీ సభ్యులందరూ హాజరు కావాలని, కోవిడ్-19 నిబంధనలను తప్పక పాటించాలని ఆమె తెలిపారు.

మోకాళ్లపై మున్సిపల్ కార్మికుల నిరసన

ప్రజాశక్తి- కుప్పం : రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికుల చేపట్టిన సమ్మె గురువారానికి మూడో రోజుకు చేరింది. కుప్పం మున్సిపాలిటీలో మూడవరోజు మున్సిపల్ కార్మికులు మోకాళ్లపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు వాడ గంగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కారం చేయడంలో పూర్తిగా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించడాని తీవ్రంగా ఖండించారు. పాదయాత్ర సందర్భంగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇస్తామని, కాంట్రాక్ట్ కార్మికుల పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారని, అయితే అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాలు మున్సిపల్ కార్మికులను ఏమాత్రం పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం మున్సిపల్ కార్మికులు సమ్మెబాట పట్టాల్సి వచ్చిందని అన్నారు. ఓ పక్క అంగన్వాడీలు 17 రోజులకు సమ్మె చేస్తుంటే సచివాలయాల ఉద్యోగుల దగ్గర బలవంతంగా సెంటర్ తాళాలు పగలగొట్టించి ప్రభుత్వం పనులు చేపట్టిందని, మున్సిపల్ కార్మికుల సమ్మె చేస్తున్నారు మరి ఇప్పుడు సచివాలయాల కార్మికుల చేత రోడ్లు, ఊడ్చే పని కాలువల్లో పూడికలు తీసే పని చేయించే ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. ఎవరు పనిపై వారు నైపుణ్యం కలిగి ఉంటారని కార్మికులు ఉద్యోగుల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేయవద్దని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు అమలుచేసి ఉద్యోగులకు సిపిఎస్ రద్దుచేసి సమ్మెను విరమింప చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మున్సిపల్ కార్మికుల సమ్మె ఉధృతమవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు పార్థబన్, గోవిందరాజులు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

మోకాళ్లపై నిలబడి నిరసన తెలుపుతున్న మున్సిపల్ కార్మికులు

'సమ్మె' నేపథ్యంలో ప్రత్యామ్నాయాలపై దృష్టి పెట్టండి: కమిషనర్

పారిశుధ్య పనులు తనిఖీ చేస్తున్న నగర కమిషనర్ అరుణ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్ : పురపాలకశాఖ పరిధిలో ఔట్సోర్సింగ్ కార్మికుల సమ్మె పిలుపు నేపథ్యంలో నగరపాలక పరిధిలో పారిశుద్ధ్య పనుల నిర్వహణకు ఎలాంటి ఆటకం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని కమిషనర్ డాక్టర్ జె.అరుణ ప్రజారోగ్య విభాగం అధికారులను, పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులను ఆదేశించారు. గురువారం ఉదయం నగరపాలక కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి మార్గనిర్దేశం చేశారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రధాన రహదారుల్లో స్వీపింగ్ పనులకు, క్షేత్రస్థాయిలో చెత్త సేకరణకు ఎలాంటి ఆటంకం లేకుండా ప్రత్యామ్నాయ ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. అధిక మొత్తంలో వ్యర్థాల సేకరణకు సంబంధించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలన్నారు. అవసరమైతే డ్వాక్రా మహిళల సాయం తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, శానిటరీ ఇన్స్పెక్టర్లు చిన్నయ్య, నరసింహ, లోకనాథం, పారిశుద్ధ్య పర్యావరణ కార్యదర్శులు, మేస్త్రిలు పాల్గొన్నారు.

పారిశుధ్య పనులు తనిఖీ

నగరంలోని కట్టమంచి చెరువుకట్ట, కూరగాయల మార్కెట్ ప్రాంతాలను నగర కమిషనర్ గురువారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కట్టమంచి చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్‌ను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలన్నారు. వాకింగ్ చేసే వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎప్పటికప్పుడు పనులు చేపట్టాలని ప్రజారోగ్య విభాగం అధికారులను ఆదేశించారు. క్రమం తప్పకుండా గ్యాంగ్ వర్కులు నిర్వహించి చెరువుకట్టపై పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. పనులు చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. అనంతరం కూరగాయల మార్కెట్ ప్రాంతాన్ని పరిశీలించారు. మార్కెట్‌లో రోజూ ఉదయం శుభ్రం చేయాలని, వ్యర్థాలను ఇష్టారాజ్యంగా పడేయకుండా వ్యాపారస్తులకు అవగాహన కల్పించాలన్నారు. మార్కెట్‌ను శుభ్రంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేస్తే చర్యలు తప్పవు

ప్రజాశక్తి- కార్వేటినగరం: ప్రభుత్వ అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని మండల తహశీల్దార్ రవికుమార్ హెచ్చరించారు. గురువారం మండల పరిధిలోని వడ్డిఇండ్లు గ్రామం వద్ద కొందరు రోడ్డుపై నిర్మాణం చేసి అక్రమ కట్టడాన్ని తొలగించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ వడ్డిండ్ల గ్రామానికి చెందిన వ్యక్తి నాలుగు రోడ్ల కూడలిలో రాక పోకలకు ఇబ్బంది కలిగే విధంగా ఏలాంటి సమాచారం లేకుండా అక్రమంగా భవన నిర్మాణం చేపడుతున్నట్లు అందిన సమాచారం మేరకు జిల్లాస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిర్మాణాన్ని తొలగించినట్లు తెలిపారు. మండల పరిధిలో ప్రభుత్వస్థలాల్లో నిబంధనలను ఉల్లంగించి అక్రమనిర్మాణాలు చేపడితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఆర్ఐ రెడ్డెప్ప, వీఆర్వో గోపి, విలేజీ సర్వేయర్ చరణ్ తేజ పాల్గొన్నారు.

పకడ్బందీగా భద్రత : కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: ఈవీఎం గోడౌన్ వద్ద భద్రత పకడ్బందీగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ ఈవీఎం గోడౌన్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ఈవీఎం గోడౌన్ వద్ద పకడ్బందీగా భద్రత నిర్వహించాలని తెలిపారు. 24 గంటలు సీసీ కెమెరాలు పనిచేసేలా చర్యలు చేపట్టాలన్నారు. గోడౌన్‌లోని ఈవీఎంలను పరిశీలించారు. కార్యక్రమంలో డిఆర్ఓ రాజశేఖర్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ బ్యూలా, సిబ్బంది ఉమాపతి, మనోజ్ పాల్గొన్నారు.

నేడే జగనన్న విద్యాదీవెన జమ

జిల్లాలో 30,111 మందికి రూ.18.72 కోట్లు లబ్ధి: కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జగనన్న విద్యాదీవెన కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి ఈనెల 29న భీమవరం నుండి ప్రారంభించనున్నారని జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా సచివాలయం నుండి ఈ కార్యక్రమానికి జిల్లా మంత్రులు, జెడ్పి చైర్మన్, శాసనసభ్యులు, ఎంఎల్‌సిలు, నగర మేయర్, ప్రజాప్రతినిధులు వర్చువల్ విధానంలో పాల్గొంటారని తెలిపారు. జగనన్న విద్యాదీవెన కింద రాష్ట్రంలోని ఐటిఐ, పాలిటెక్నిక్, ఫార్మాసి, అన్ని డిగ్రీ కోర్సులలో అర్హులైన ప్రతి ఎస్‌సి, ఎస్‌టి, బిసి, కాపు, ముస్లిం, క్రిస్టియన్ మైనారిటీలకు చెందిన విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్ మెంట్ అందించడం జరుగుతున్నదని, జగనన్న విద్యాదీవెన కార్యక్రమం కింద జిల్లాలోని అర్హులైన 30,111 మంది విద్యార్థులకు జనవరి నుంచి మార్చి వరకు గల ట్యూషన్ ఫీజు రూ.18.72 కోట్లను ముఖ్యమంత్రి కంప్యూటర్‌లో బటన్‌నొక్కి నేరుగా వారి తల్లుల ఖాతాలకు జమ చేయనున్నారని తెలిపారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల

సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

ఎస్ఎస్ఏ ఉద్యోగుల సమ్మెకు మద్దతు తెలుపుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు చైతన్య

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పాదయాత్ర సందర్భంగా జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.చైతన్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మె గురువారానికి ఎనిమిదో రోజు కొనసాగింది. జిల్లా కలెక్టరేట్ ఎదుట సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. వీరి పోరాటానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు చైతన్య గురువారం మద్దతు తెలిపారు. ఉద్యోగుల న్యాయమైన కోరికలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు. పాదయాత్ర సందర్భంగా అనేక హామీలు ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీని మర్చిపోవడం అత్యంత దారుణమన్నారు. అంగన్వాడీలు వీరోచిత పోరాటం చేస్తున్నారని అంగన్వాడీల సమస్యలపై ప్రభుత్వం అత్యంత నిర్లక్ష్య ధోరణితో వివరించడం బాధాకరమన్నారు. ఉద్యోగ కార్మికుల సమస్యలపై జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే ఉద్యమాలను ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఉద్యోగుల జేఏసీ నాయకులు లోకనాథం, శ్రీనివాస యాదవ్ పాల్గొన్నారు.

హోరా హోరీగా క్రీడాపోటీలు

వెదురుకుప్పం: క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న అధికారులు

పెద్దపంజాణి: క్రీడాసామాగ్రి అందిస్తున్న ఎంపీపీ

ప్రజాశక్తి-వెదురుకుప్పం: మండలంలోని పచ్చి కాపల్లం సచివాలయ పరిధిలో గురువారం జరిగిన ఆడుదాం ఆంధ్ర క్రీడల్లో భాగంగా కబడ్డీ పోటీల్లో పావిన్నర్‌గా పచ్చికాపల్లం దాసరికాలంనీ జట్టు, రన్నర్‌గా జిఎం పల్లి జట్టు నిలిచాయి. వీరికి ఎంపిడివో ప్రేమ రాజ్ కుమార్, ఈవోపీఆర్డి పురుషోత్తం, డిడిఒలు కుమార్, శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో ట్రోఫీలను అందజేశారు.

కార్వేటినగరం: యువతలోని క్రీడా నైపు ణ్యాన్ని వెలికితీసేందుకే రాష్ట్ర ప్రభుత్వ ఆడుదాం ఆంధ్ర పేరటి క్రీడా పోటీలు నిర్వహిసు ్తన్నట్లు ఎంపీపీ లతబా లాజి అన్నారు. గురు వారం స్థానిక ఆర్‌కే ఎస్ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వ హించిన వాలీబాల్ పోటీ లను ప్రారం భించారు. కార్యక్రమంలో సర్పంచ్ ధనంజయవర్మ, ఈవోపీఎస్ మణి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్ఆర్‌పురం: ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా గురువారం 49 కొత్తపల్లి మిట్ట జెడ్పి ఉన్నత పాఠశాల మై దానంలో క్రికెట్, కబడ్డీ, బ్యాడ్మింటన్ పో టీలు నిర్వహించారు. సర్పంచ్ డివి. డిల్లెయ్య, మండల తాసిల్దార్ బెన్ను రాజు, పంచాయతీ కార్యదర్శి కోదండరామిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు యేసురత్నం, నాయకులు పాల్గొని క్రీడాకారులను అభినందించారు.

పెద్దపంజాణి: గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఆరోగ్యకరమైన జీవన విధానానికి క్రీడలు అవసరమని ఎంపీపీ రెడ్డప్ప అన్నారు. గురువారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చలమంగళం పంచాయతీలో సర్పంచ్ డి.యం ఫాజిలా లతీఫ్ ఆధ్వర్యంలో చిన్నేపల్లి హైస్కూల్లో పలు క్రీడా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బాగారెడ్డి, జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, నాయకులు నాగశంకర్‌రెడ్డి, ఎంపీటీసీ షఫీ ఉల్లా, సన్నపరెడ్డి, ఎంపీడీవో అబ్దుల్‌రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

క్రైంన్యూస్

తల్లి మృతదేహం వద్ద రోదిస్తున్న చిన్నారులను అక్కున చేర్చుకుంటున్న స్థానికులు

పోలీసులకు అప్పగించేందుకు గౌతమ్‌ని అదుపులోకి తీసుకున్న స్థానికులు

అమ్మా... ఇక రావా...!

- అనుమానాస్పదంగా వివాహిత మృతి
- భర్తను పోలీసులకు అప్పగించిన స్థానికులు
- తల్లి మృతదేహం వద్ద చిన్నారుల రోదన

ప్రజాశక్తి-ఎస్ఆర్‌పురం: అనుమానాస్పదంగా వివాహిత మృతి చెందిన సంఘటన గురువారం ఎస్ఆర్ పురం మండలం చిత్తూరు-పుత్తూరు జాతీయ రహదారిలోని ఓ ఇటుకల బట్టీ వద్ద చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. మండలంలోని వెంకటాపురం దళితవాడకు చెందిన ధన్య(28), కర్నాటక రాష్ట్రం బెంగళూరు, ఇందిరానగర్‌కు చెందిన గౌతమ్(32)కి ఐదేళ్ల కిందట వివాహం అయింది. వీరికి దానివేల్(3), యప్సిక(9నెలల) పిల్లలు ఉన్నారు. ధన్య తల్లిదండ్రులు శాంతి, పొన్నా విజయ్‌కుమార్‌లు చిత్తూరు-పుత్తూరు జాతీయ రహదారి పక్కన సిమెంట్ బట్టీల్లో కార్మికులుగా పనిచేస్తున్నారు. మృతురాలు ధన్య రెండో కాన్పుకని తల్లిదండ్రుల వద్ద ఉంటోంది. ఈ నెల 24వ తేదీ గౌతమ్ ధన్య వద్దకు వచ్చారు. రెండు రోజులుగా ధన్య, గౌతమ్‌లు మధ్య గొడవలు జరిగాయి. గురువారం ఉదయం ఇరువురు గొడవపడ్డారు. మధ్యాహ్నం ధన్య మృతి చెందగా అనుమానం రాకుండా అనారోగ్యమంటూ గౌతం భార్యను ఆసుపత్రికి తీసుకెళ్లాడని, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించడంతో చేసేది లేక తీసుకొచ్చాడని స్థానికులు, కుటుంబీకులు చెబుతున్నారు. దీంతో భర్త గౌతమ్‌ని గ్రామస్తులు అదుపులోకి తీసుకొని పోలీసులకు అప్పగించారు. అతని విచారించాలని పోలీసులను కోరారు. పాలసముద్రం ఎస్ఐ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అమ్మ చుట్టూ చిన్నారుల రోదన

తల్లి మృతదేహం చుట్టూ చిన్నారులు రోదిస్తూ తిరిగారు. అమ్మ ఇక లేదని తెలియక అమ్మ.. లే అమ్మా అంటూ చుట్టూర తిరిగారు. తన తల్లి పక్కన కూర్చొని తల్లిని పలకరించే ప్రయత్నం చేస్తుంటే అది చూసిన స్థానికులు దు:ఖం ఆపుకోలేక అమ్మలేదని చిన్నారులకు అర్థమైయ్యేటు చెప్పలేక గుండెలవిసేలా రోదించారు. వారి దు:ఖాన్ని చూసిన చిన్నారులకు అర్థంకాక ఎక్కిఎక్కి ఏడ్చారు. సంఘట స్థానకులతో పాటు పోలీసులను కలచివేసింది.

మండలానికి చేరిన ఆరోగ్యశ్రీ కార్డులు

కార్యదర్శులకు కార్డులు అందజేస్తున్న ఎంపీడీవో

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: రాష్ట్ర ప్రభు త్వం అందిస్తున్న ఆరోగ్యశ్రీ కార్డులు మండలానికి చేరుకున్నాయి. గురువారం ఎంపీడీవో కార్యాలయానికి అందాయి. వాటికి సంబంధించి ఎంపీడీవో హరిప్ర సాద్‌రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ కార్య దర్శులు, సర్పంచ్‌లకు అందజేశారు. ప్రతి లబ్ధిదారునికి కార్డులు అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలాజీ, పంచాయతీ కార్యదర్శులు దుర్గాప్రసాద్, ఉమాపతి కార్యాలయ సిబ్బంది బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు: తహశీల్దార్

అక్రమ నిర్మాణాన్ని తీయిస్తున్న తహసీల్దార్ రవికుమార్

ప్రజాశక్తి-కార్వేటినగరం: ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు చేపడితే చర్యలు తప్పవని మండల తహ శీల్దార్ రవికుమార్ అన్నారు. గురు వారం మండల పరిధిలోని వడ్డిఇం డ్లు గ్రామం వద్ద కొందరు రోడ్డుపై అక్రమ నిర్మాణాలు చేపట్టినట్లు గుర్తించి ఆ కట్టడాలను తొలగించా రు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ రోడ్ల కూడలిలో రాక పోకలకు ఇబ్బంది కలిగే విధంగా ఏలాంటి సమాచారం లేకుండా ఆక్రమంగా భవన నిర్మాణం చేపడు తున్నట్లు అందిన సమాచారం మేర కు జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి నిర్మాణాన్ని తొలగిం చినట్లు తహసీల్దార్ తెలిపారు. మండల పరిధిలో ప్రభుత్వ స్థలాల్లో నిబంధనలను ఉల్లంగించి అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్.ఐ రెడ్డెప్ప, వీఆర్వొ గోపి, విలేజీ సర్వేయర్ చరణ్ తేజ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ మద్యం సీజ్

స్వాధీనం చేసుకున్న మద్యం చూపుతున్న పోలీసులు

ప్రజాశక్తి-గంగాధరనెల్లూరు: మండలంలోని పెద్దకాల్వ పంచాయతీ ఠాణా జంక్షన్ వద్ద బుధవారం సాయంత్రం అక్రమంగా తరలిస్తున్న కర్నాటక మద్యం సీజ్ చేసినట్లు ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేకరులకు వివరాలను వెల్లడించారు. బుధవారం సాయంత్రం ఠాణా కూడలి వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా కారును ఆపేందుకు ప్రయత్నించగా ఓ వ్యక్తి కారును విడిచి పారిపోయినట్లు తెలిపారు. కాగా కారులో రూ.82వేలు విలువైన కర్నాటక మద్యం 27బాక్సులు గుర్తించి స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడు గజేంద్రగా విచారణలో తేలిందన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. దాడుల్లో పోలీసులు ఎఎస్ఐ ఆంజనేయులురెడ్డి, హెడ్ కానిస్టేబుల్ గోపి, పోలీసులు భరత్, సురేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

ట్యాబ్‌లు అందజేస్తున్న ఎంపీపీ

ప్రజాశక్తి-నగరి : మండలంలోని అడవికొత్తూరు ప్రాథమికోన్నత పాఠశాలలోని 8వ తరగతి విద్యార్థులకు గురువారం ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ భార్గవి, ఎంఈవో శ్రీదేవి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నాడునేడు పథకంలో పాఠశాలను నవీకరించడం జరిగిందన్నారు. ప్రస్తుతం విద్యార్థులకు ట్యాబ్‌లను అందిస్తున్నామన్నారు. విద్యాభివృద్ధి ప్రభుత్వం చేస్తున్న కృషి తల్లిదండ్రులు గుర్తించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, వలంటీర్స్ పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న యూటీఎఫ్ నాయకులు

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: మండల కేంద్రం లోని జెడ్పి బాలుర ఉన్నత పాఠశా లలో గురువారం యూటీఎఫ్ నాయ కులు ఎంఈవోలు సాయిలీల, సుబ్ర మణ్యం, హెచ్ఎంలు విశ్వనాథయ్య, గౌహర్‌సుల్తానా చేతుల మీదుగా ఆ సంఘం క్యాలెండర్, డైరీని ఆవిష్కరి ంచారు. కార్యక్రమంలో యు.టి. ఎ ఫ్. రాష్ట్ర కౌన్సిలర్ ప్రకాష్, సి.పి. ఎస్.జిల్లా కన్వీనర్ శశికుమార్, అధ్యక్ష కార్యదర్శులు రాజేష్, మోహ న్, ఆర్థిక కార్యదర్శి శరవణన్, మహిళ కన్వీనర్ లావణ్య, సభ్యులు పాల్గొన్నారు.

చిత్తూరులో క్రీడాపోటీల పర్యవేక్షణకు కంట్రోల్ రూం ఏర్పాటు

అధికారులతో సమీక్షిస్తున్న జెసీ శ్రీనివాసులు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. అందుకోసం చిత్తూరు జిల్లా కేంద్రం నుంచి ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేసి యాంత్రాంగాన్ని సమన్వయం చేస్తున్నట్లు తెలిపారు. గురువారం చిత్తూరు జిల్లా కేంద్రంలోని జ్యోతిరావు పూలే భవనంలో కాల్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జెసీ కాల్ సెంటర్‌లో నియమించిన సిబ్బందితో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ కేటాయించిన మండలాలలో షెడ్యూల్ ప్రకారం ఆడుదాం ఆంధ్ర కార్యక్రమం పర్యవేక్షిస్తూ ఉండాలని సూచించారు. కార్యక్రమంలో డిఎల్‌డిఓ రవికుమార్, వయోజన విద్య అధికారి నాగేశ్వరరెడ్డిలను మానిటరింగ్ అధికారులుగా నియమించారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

తాగునీటి బోరు వేయిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఎస్ఆర్‌పురం: మండలంలోని తయ్యూరు పంచాయతీ చిన్నతయ్యూరు గ్రామంలో నెలకొన్న తాగునీటి సమస్య పరిష్కారానికి ఎంపీపీ సరిత చర్యలు చేపట్టారు. గ్రామానికి నూతన బోరు మంజూరు చేశారు. గురువారం బోరు డ్రిల్లింగ్ కార్యక్రమం ప్రారంభమైంది. సమస్య పరిష్కరించేందుకు ఎంపీపీ తీసుకున్న చర్యలపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కల్పవృక్షం లాంటిది కాంగ్రెస్

- జిల్లా పార్టీ అధ్యక్షులు పోటుగారి భాస్కర్

కేక్ కట్ చేస్తున్న పోటుగారి భాస్కర్

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: కాంగ్రెస్ పార్టీ పేదలకు కల్పవృక్షం లాంటిదని చిత్తూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పోటుగారి భాస్కర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ 139 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జండా ఆవిష్కరించారు. అనంతరం భాస్కర్ మాట్లాడుతూ భారతీయులను బ్రిటిష్ వారి బానిస సంకెళ్ళ నుంచి విముక్తి కలిగించి, బ్రిటిష్ వారిని తరిమికొట్టి భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని అందించిన పార్టీ అని పోటుగారి భాస్కర్ కొనియాడారు. ఎంతోమంది కాంగ్రెస్ నాయకులు ప్రాణాత్యాగాలు చేసారని, అలాంటి కాంగ్రెస్ పార్టీలో ఉండటం తమ అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో చిత్తూరు అసెంబ్లీ కన్వీనర్ పూతలపట్టు ప్రభాకర్, జీడీ నెల్లూరు అసెంబ్లీ కన్వీనర్ కలికిరి నారాయణ స్వామి, జిల్లా ఓబీసీ సెల్ చైర్మన్ రావూరి పూర్ణ చంద్రశేఖర్, పీసీసీ డెలిగేట్ ఏపీ పరదేశి, సమన్వయ కమిటీ సభ్యులు గోవర్ధన్ రెడ్డి, కన్నన్, ధనలక్ష్మి, రాణి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నగరి: నగరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 139 వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నగరి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు భానుమూర్తి, నటరాజ మొదలియార్, ఢిల్లీ, దేశయ్య, చిరంజీవి రెడ్డి, కేశవులు, కుమార్, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

'ప్రాథమిక దశలో గుర్తిస్తే కుష్ఠును నయం చేసుకోవచ్చు'

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్యులు

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: కుష్టు వ్యాధి ని ప్రాథమిక దశలో గుర్తిస్తే నయం చేసుకొనే అవకాశం ఉందని తుంబ కుప్పం ప్రాథమిక వైద్యులు రాయలు అన్నారు. గురువారం మండల కార్యాలయంలో ఆరోగ్య సిబ్బందికి కుష్ఠువ్యాధి నివారణ చర్యలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో డిపిఎంవో మణి, ఎంపీహెచ్‌వో రమేష్, ఏపీఎంవో హరికృష్ణ, మహిళ ఆరోగ్య సూపర్వైజర్ ఆముద తదితరులు పాల్గొన్నారు.

బోయకొండ హుండీ ఆదాయం రూ.46లక్షలు

చౌడేపల్లి ఆలయ హుండీ లెక్కిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-చౌడేపల్లి: బోయకొండ గంగమ్మ ఆలయానికి భక్తులు సమర్పించిన కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ.46లక్షలు వచ్చినట్లు ఈవో చంద్రమౌళి తెలిపారు. గురువారం ఆలయంలో హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. హుండీ ద్వారా రూ.46,04,427 సమకూరగా, 52గ్రాముల బంగారం, 480గ్రాముల వెండితో పాటు రణభేరి గంగమ్మ ఆలయ హుండీ ద్వారా రూ.34,850 వచ్చినట్లు ఈవో వివరించారు. దేవదాయశాఖ చిత్తూరు డివిజన్ టెంపుల్ ఇన్స్‌పెక్టర్ సుబ్రహ్మణ్యం నాయుడు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. చైర్మన్ నాగరాజురెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు రాందాస్, భారతి, రాజేష్, హైమావతి, రెడ్డమ్మ, ఆలయ అధికార అర్చక హుండీ లెక్కింపు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి లబ్ధిదారునికీ సంక్షేమం అందించాలి : జెడ్పి చైర్మన్

ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేస్తున్న జెడ్పీ చైర్మన్

ప్రజాశక్తి-పెద్దపంజాణి: అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులకు సంక్షే మ పథకాలు అందజేయాలని జెడ్పి చైర్మన్ శ్రీనివాసులు అన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులు పరిశీలిం చారు. సిబ్బంది హాజరు వివరాలను ఆరాదీశారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో నిశ్పక్షపా తంగా వ్యవహరించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో అబ్దుల్ రహీం, ఈవోఆర్డీ శారదాదేవి, వైసీపీ మండల కన్వీనర్ బాగారెడ్డి, ఎంపీటీసీ గురునాథ్, కార్యాలయ సిబ్బంది నాగరాజ తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడి హేయం

- జాతీయ మానవ హక్కుల బృందం డిమాండ్

బాధితుడిని విచారిస్తున్న బృందం సభ్యులు

ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని మబ్బువాళ్లపేట గ్రామంలో దళితులపైన దాడి చేసిన అగ్రకుల పెత్తందారులు గోవర్ధన్ ,రాకేష్, దుర్గా వారి అనుచరులను వెంటనే అరెస్టు చేయాలని జాతీయ మానవ హక్కులు, అవినీతి నిర్మూలన సంస్థ బృందం డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న జాతీయ మానవ హక్కుల బృందం గురువారం గ్రామాన్ని సందర్శించి బాధితులతో జరిగిన సంఘటనపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు డివి.మునిరత్నం, వేలయుధం, పార్థసారథి, మణి, సోము మాట్లాడుతూ 26వ తేదీన సంఘటన జరిగిన తక్షణమే సంబంధిత పోలీస్‌స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేస్తే అక్కడ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. న్యాయం కోసం బాధితులు రెండు రోజులు కార్యాలయం చుట్టూ తిరిగితే ఆ తర్వాత ఎఫ్ఐఆర్ నమోదు చేయడం బాధాకరమన్నారు. ఓ ఫంక్షన్ కార్యక్రమం వద్ద బాధితుడు రవి నిల్చుకొని ఉండగా గోవర్ధన్, రాకేష్, దుర్గ, వీరి అనుచరులు కొంతమంది కులం పేరుతో తిట్టి కొట్టి అవమానించడం, రవిని చంపేస్తారేమోనని కాపాడుకోవడానికి అదే వీధికి చెందిన దళిత మహిళలు వనిజ, ఈశ్వరమ్మలపై విచక్షణ రహితంగా దాడి చేసి కొట్టడం దుర్మార్గమన్నారు. దళితులపై దాడి చేసినవారే దళితులపై కౌంటర్ కేసులు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తే దయచేసి పోలీసులు వారు వాటిని తిరస్కరించాలని కోరారు. పోలీసు అధికారులు స్పందించి నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని, ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా డాక్టర్ కనకాచారి



ప్రజాశక్తి-యాదమరి: పీఆర్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా డాక్టర్ కనకాచారి ఎన్నికయ్యారు. గురువారం విజయవాడలో రాష్ట్ర స్థాయి మధ్యంతర కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఇందులో భాగంగా యాదమరికి చెందిన సీనియర్ గణిత ఉపాధ్యాయులు కె.కనకాచారిని రెండవసారి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నట్లు కనకాచారి తెలిపారు. అదేవిధంగా మండలంలోని భౌతి కశాస్త్ర ఉపాధ్యాయులు జె.భాస్కరరెడ్డి రాష్ట్ర కౌన్సిలర్‌గా ఎన్నికైనట్లు తెలి పారు. తమపై నమ్మకంతో ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. సంఘం బలోపేతానికి కృషి చేస్తానాని కనకాచారం తెలిపారు. కనకాచారి భాస్క రరెడ్డిల ఎన్నికపై మండల అద్యక్ష, ప్రదాన కార్యదర్శులు శివప్రసాద, సురేష్‌రెడ్డి, నాయకులు హరికృష్ణ, ఆనంద పిళ్ళై, హిమబిందు, విశ్వనాథ్, షహనజ్, కాంచన, స్వర్ణలత తదితర సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

నటుడు విజయ్‌కాంత్‌కు అభిమానుల నివాళి

ప్రజాశక్తి-నగరి: తమిళనటుడు, డీఎండీకే పార్టీ వ్యవస్థాప కులు విజయకాంత్ గురువారం మరణించారు. మున్సిప ల్ పరిధి కీళపట్టు దళితవాడలో విజయకాంత్ అభిమా నులు కౌన్సిలర్ అణెమ్మయాకోబ్ ఆధ్వర్యంలో విజయ కా ంత్ చిత్రపటాన్ని, ప్లెక్సీని ఏర్పాటుచేసి పూజలు చేశారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలంటూ నివాళులర్పించారు.

రైతులు కొబ్బరి సాగుకు సన్నద్ధంకండి

- ఉద్యాన శాస్త్రవేత్త తిరుపాల్ రెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న ఉద్యాన శాఖ డిడి మధుసూదన్ రెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: జిల్లాలో కొబ్బరి సాగుకు మంచి వాతావరణం ఉందని గతంలో మాదిరిగా సాగును గణ నీయంగా పెంచినట్లయితే ఉపయోగకరంగా ఉంటుందని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన యూనివర్సిటీ సీనియర్ శాస్త్రవేత్త తిరుపాల్‌రెడ్డి అన్నారు. కొబ్బరిబోర్డు ఆధ్వర్యంలో కట్టమంచి బాలకృష్ణారెడ్డి మ్యాంగో భవన్‌లో గురువారం ఉద్యానవన సిబ్బంది, రైతులతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా శాస్త్రవేత్త మాట్లాడుతూ కొబ్బరి ద్వారా మంచి ఆదాయం పొందే అవకాశం ఉందని ఒకప్పుడు చిత్తూరు జిల్లాలో భారీస్థాయిలో అయ్యేదని ప్రస్తుతం చాలామంది రైతులు ఈ పంట సాగుకు మొగ్గు చూపుతున్నారని మంచి యాజమాన్య పద్ధతులు నాణ్యమైన మొక్కలు ద్వారా తక్కువ కాలంలో పంటలను సాధించే మొక్కల ద్వారా మంచి ఆదాయం పొందే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం జిల్లాలో పొలం గట్ల మీద కొబ్బరి సాగు చేయడం జరుగుతుందని కోస్తా జిల్లాలలో లాగానే చిత్తూరు జిల్లాలో కూడా సాగు చేసే అవకాశం ఉందన్నారు. కొబ్బరిబోర్డు డిప్యూటీ డైరెక్టర్ కుమార్ వేల్ మాట్లాడుతూ ఒకప్పుడు చిత్తూరు జిల్లాలో భారీ ఎత్తున సాగు అయ్యేదని ప్రస్తుతం కొంతమంది మామిడికి ప్రత్యామ్నాయ పంటగా సాగు చేయాలని భావిస్తున్నారని తాజాగా 500హెక్టార్లకు సంబంధించి విస్తరించాలని భావిస్తున్నారన్నారు. రానున్న కాలంలో మరింతగా విస్తరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో కొబ్బరిని విస్తరించేందుకు వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ కొబ్బరిబోర్డు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రానున్న కాలంలో ఎగుమతులకు వీలైన నాణ్యత గల కొబ్బరిసాగు విధానాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి అవగాహన కలిగించి మంచి ఉత్పత్తులు సాధించేలా చర్యలు తీసుకుంటామన్నారు. పంట విస్తరణ కోసం పలు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఉద్యానవనశాఖ జిల్లా అధికారి మధుసూదన్‌రెడ్డి, శాస్త్రవేత్త శ్రీనివాసులు రెడ్డి, ఏపీఎంఐపి పిడి రమణారెడ్డి, ఉద్యానవన శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

Loss of Document

I, V. Sankaraiah, S/o V.Venkatappa R/at D.No.7-482, Chowdepalle, Venkatagirikota (M), Chittoor Dt. A.P-517214, herewith declare that I have lost original sale deed document bearing no. 349/2008 at my house shifting, if anyone found please contact at above address. today onwards I used to certificate copy of Sale deed 349/2008 for my property transaction. If any one found and used that above original document become illegal and void transaction and my self taking loan from Veritas Finance V Kota branch by pledging my Certified copy of Sale Deed Doc. No. 349/2008.